THE HINDU RELIGION.

హిందూమతము.

RE PRINTED FROM

THE HINDU REFORMER.

BY

M. BUTCHIAH PANTULU.

PRINTED AT "SREE RAJAH RAM MOHAN ROY PRESS."

No. 48. Vellalar Street. Purasaivankam,

MADRAS.

May 1889.

THE HINDU RELIGION.

హిందూమతము.

హిందువులందఱు అప్రధానమైన కర్మవిషయములందు కొన్ని తారతమ్యములను గలిగిన యొకమతమునే కలిగియున్నట్లనేకుల యభిప్రాయము గొనఁబడుచున్నది. ఇది గొప్ప పొరపాటు. అనేకమతముల సముదాయమునకు హిందూమతమను పేరు వాడఁబడుచున్నది. ఈమతములు ప్రపంచమునందుగల వివిధమతములవలె తారతమ్యములను కలిగియున్నవి. హిం [illegible] నాస్తికత్వమును, కొ [illegible] తయు మని మఱికొందఱియభిప్రాయము. పూర్వనిర్ధారణమును క [illegible] షించుచున్నారు. మఱికొందఱు ఈశ్వరునియొక్క నిర్హేతుక కృపకర్తృముగ జీవత్కాలయాత్ర చేయుటచేతనే ముక్తికలుగునని బోధించుచున్నారు. బ్రహ్మజ్ఞానమును సంపాదించుకొనుటకు ఓషధులసహాయమును కొందఱు కోరుచున్నారు. మఱికొందఱు యోగాభ్యాసము, ఇంద్రియవశీకరణము మొదలగువానిని కోరుచున్నారు. వేయేల? హిందూమతము సర్వమతసిద్ధాంతసంగ్రహముగానున్నది. గనుక సాధారణముగా సమస్తమతమును తెలిసికొనవలయునని కోరువారికి లాభకరమని తలఁచి హిందూదేశమున నిదివఱకు వ్యాప్తమైనట్టియు, ఇప్పుడు వ్యాప్తమగుచున్నట్టియు, ప్రతిమతమును నేను పరిశీలించినంతవఱకు నీదిగువ నుదహరించుచున్నాను. సర్వమతసిద్ధాంతములను సంపూర్ణముగా పరిశీలించియుండనందున క్రమమైనవరుసను అవి వ్రాయఁబడియుండవు. ప్రతిమతమునందలి ముఖ్యసిద్ధాంతములు దెలిసినపుడు యాతత్త్వను సంపూర్ణముగా గ్రహించి మతాలోచనాభివృద్ధిని కనుగొని హిందూదేశమునందలి వివిధమత

చార్వాకమతసిద్ధాం...

ఇదిచాల పురాతనసిద్ధాంతము. ఇప్పుడుదీని నవలంబించు... ధారణముగా నెవరనులేరు. దీనిలో పృథివి, అప్పు, తేజస్సు, వాయువు, నాలుగుభూతములు మూలకారణములు. కొన్నిపదార్థ... సంయోగము... లన మైకగుణముకలిగినట్లు ఈ నాలుగుభూతములు శ... ధరించు... గానేజ్ఞానముపుట్టుచున్నది. ఇవి నశించినతోడనే జ్ఞాన... నశించుచున్నది. జ్ఞానము... కలిగియున్న శరీరమే ఆత్మయనంబడును. ...కంటె భిన్న మైనయాత్మ కలదనుటకు నిదర్శనము గానబడదు. మానవులుపొందవల నసుఖము ఇంద్రియసుఖము. వారుపొందగలనరకము ప్రాపంచికకారణము లవలనకలుగు ప్రాపంచికబాధలు. ప్రపంచ సంబంధియగు రాజునే త... సర్వాధికారిగాను, శరీరవియోగమునే మోక్షముగాను, భావింపుదురు.

జైమినిసిద్ధాంతము లేక పూర్వమీమాంస.

ఇది యన్నిటికంటె చాల పురాతనము. దీనిసిద్ధాంతములను బ్రాహ్మ... వలంబించవలసినవారుగా నున్నారు. శంకరాచార్య ప్రణీతంబగు ...ంతశాస్త్ర (ఉత్తరమీమాంస) మునకుపూర్వపుదగుటచే దీనిని పూర్వమీ మాంసమనిచెప్పుదురు. దీనిసిద్ధాంతము లెట్టివనగా —(౧) ప్రపంచము... ము-మిథ్యగాదు. (౨) దానికి ఆద్యంతములులేవు. (3) వేదములు ఆద్యంతం లులేనివి; అవి నీతిమతబోధకములు. (౪) స్వర్గము నరకము అను రెండు స్థ ములుగలవు. (౫) ఆత్మ ఆద్యంతములులేనిది. (౬) తమతమ కర్మానుసా ముగ ఆత్మలకు పునర్జన్మముగలదు. (౭) యజ్ఞములను, వేదవిహితమైన కర్మములను, చేయుటవలన ఆత్మలకు స్వర్గము లభించును. (౮) యజ్ఞము స్వర్గమునేగాక ప్రాపంచికసుఖములనుగూడనిచ్చును. (౯) వేదముల అనుసరించుటకు అగత్యమైన జ్ఞానముకంటె నెక్కుడుజ్ఞానమవసరము లేనియ నికట్టులో నాత్మను పెట్టవలెను. మిగిలిన యంశములలో తనయిష్టానుసా ముగా మానవుడు నడువవచ్చును. (౧౦) బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకుమా త్రమే యజ్ఞాదికర్మములను జేయుట కధికారముగలదు.

• ఈపై నుదహరించినవి ముఖ్యసిద్ధాంతములు - ఈమతస్థాపకుడై జైమినాచార్య యజ్ఞములను చేయవలసినపద్ధతిని వివరముగాం దెలిపియు న్నాడు.- దానిని నిచ్చట వ్రాయుట యనావశ్యకము.

బౌద్ధమతము.

క్రీస్తుశకమునకు ౬౦౦ సంవత్సరముల క్రిందట బౌద్ధునివలన ఈమ
ము స్థాపింపఁబడినది. ఈ మతముయొక్క ముఖ్యసిద్ధాంతము లెవ్వియన
:— (౧) బాధయునికి. (౨) బాధకు కారణము కామము. (౩) కా
ము నణఁచుటచేత బాధ నివారణమగును. (౪) దానినణఁచుటకు
ర్గము జ్ఞానము. (౫) ఈ జ్ఞానమును సంపాదించుటకు మానవుఁడు,
)క్రమమైనభక్తిని,(ఆ)క్రమమైనయభిప్రాయమును,(ఇ)క్రమమైనమాటను,
ఈ)క్రమమైనసిద్ధాంతమును, (ఉ)ఆహారసంపాదనమునకు క్రమమైనసాధన
ను,(ఊ)క్రమమైనయత్నములను,(ఋ)క్రమమైన జ్ఞాపకమును,(ౠ)క్రమ
న ధ్యానమును,అభ్యాసము చేయవలయును. ఈయెనిమిదియు మోక్షసా
ములని చెప్పఁబడుచున్నవి. బాధానివృత్తికే మోక్షమని పేరు.

బౌద్ధులు (౧)మాధ్యమికులనియు,(౨)యోగాచారులనియు,(౩) సౌ
ంతికులనియు,(౪)వైభాషికులనియు నాలుగు తెగలుగా నున్నారు.

(౧) ఉనికిగలసర్వము ఈ క్షణకాలముండునది గనుక ఏదియును
రమునిచ్చుటకు సాధనమైన పదార్థము గాదనియును, ఉనికిగలదంతయు
యూహయనియును, ఈ యూహలన్నియు అంతమునొందినప్పుడు సు
జ్ఞాపకమైన అంత్యనాశనము కలుగుననియును. (౨) పునర్జన్మ
గా బాధకంటె వేఱుకాదనియును మాధ్యమికులు.
ంచములో నున్నదంతయు ఈ క్షణకాలమ
డు పదార్థము చిరకాలముండు నదిగా
గా నేయదృశ్యమగుననియును, వారి
స్తమించునప్పుడు ఆకాశము
హస్తములందు నెమలియీకల నుంచుకొని
రుదురు. దాతయింటివాకిట నిలుచుండియె నీటినిగాని అన్నమునుగాని చే
లోనుంచుకొని పుచ్చుకొనెదరు. వీరు స్త్రీలు గొప్పజ్ఞానమును బడయఁజా
రని చెప్పెదరు. మొదటితెగవారందుకు భిన్నముగా జెప్పుదురు.

సాంఖ్యమతము.

కపిలకృతంబైన నాస్తికసాంఖ్యమని, పతంజలికృతంబైన యాస్తిక
సాంఖ్యమని, సాంఖ్యమతము ద్వివిధము. క్రీస్తునకు పూర్వము ఏడవశతాబ్

యోగాచారులు బాహ్యపదార్థములు శూన్యమని యొప్పుకొనినను లోపలిపదార్థమును శూన్యమని యొప్పుకొనరు. అనఁగా, మనస్సంబంధమైన యద్భుతములు నిరాధారములైనవనియనరు. జ్ఞానము దానియొక్క సూత్ర మనియును, తనంతటతానే పోషించుకొనునది అనియును, స్వతః తాను ప్రకాశించునది అనియును, తెలిసికొనుటయే జ్ఞానమనియును, వారిసిద్ధాంతము. జ్ఞానమువలన నిరాకరింపఁబడునదేదియును లేదు. జ్ఞానమునకుమించిన తెల్విియులేదు. కర్తయైన తెలివికిని కర్మయైన తెలివికిని నడుమనుండెడి యెడతెగని యాలోచనవలన కరఁగిపోవునట్టి మాయయైయున్నది.

బాహ్యప్రపంచములేదను వాదమునిస్సారమైనదనియును, దృశ్యమగుచుండిన బాహ్యప్రపంచమున్నదనియును, అది యూహవలన కలుగు అనుమాన సమయములందు ఒకకాలము మొదలు మఱియొక కాలమువఱకును ఉండునది కాదనియును, సౌత్రాంతికుల యభిప్రాయము.

సౌత్రాంతికుల యభిప్రాయములలో దాదాపుగా నన్నిటిని వైభాషికు లొప్పుకొనుచున్నారు. బాహ్యపదార్థము లూహింపఁదగినవే యనుట యసంగతమనియు, పదార్థములు ఇంద్రియములచే గ్రహింపఁదగినవి కొన్నిగాను, మనస్సుచే గ్రహింపఁదగినవి మఱికొన్నిగాను ఉన్నవనియును, ఇంద్రియములచే గ్రహింపఁబడినవి ఋజువుచేయుటకు శ్రేష్ఠమైన పద్ధతియనియును, వారితాత్పర్యము.

ఆర్హతసిద్ధాంతము.

ఈ సిద్ధాంతము నవలంబించువారు జైనులు. వారు సమస్తము క్షణికములేనివి; ... నదియేయను బౌద్ధసిద్ధాంతము నంగీకరింపరు. ఆ సిద్ధాంతము ...ములు గలవు. (౯) ... ని చెప్పుచు బౌద్ధులు చెప్పినట్లుగా ప్రత్యక్షముగా ... ఆత్మలకు పునర్జన్మముగలాయు, పదార్థముండుచోట ప్రత్యక్షము లేక ...ర్మములను, చేయుటవలన ఆత్మలకులౌకిక చర్యలన్నియు అంతమును పొందవ... స్వర్గమునేగాక ప్రాపంచికసుఖములను... లెక్కింపనగా:— అనుసరించుటకు అగత్యమైన జ్ఞానముకంటె నెక్కుడుజ్ఞానమునకు పోసిన... నికట్టులో నాత్మను పెట్టవలెను. మిగిలిన యంశములలో ... ముగా మానవుడు నడువవచ్చును. (౧౦) బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు మాత్రమే యజ్ఞాదికర్మములను జేయుట కధికారముగలదు.

ఈపై నుదహరించినవి ముఖ్యసిద్ధాంతములు - ఈమతస్థాపకుడైన జైమినాచార్యి యజ్ఞములను చేయవలసినపద్ధతిని వివరముగా దెల్పియు...

ంచమునకుఁబోవును. (౫) క్రమమైనబుద్ధియు, క్రమమైన జ్ఞానమును, క్ర
మైన నడతయుకలిగిన వానికి, జన్మరాహిత్యముకలుగును. (౬) అంతరా
యములు లేనట్టివైన సర్వవిషయములను తెలిసికొనఁగోరును. గనుక ఆ జ్ఞా
సంపాదనమునకు అంతరాయములు తగ్గినట్టివైన ఆత్మ సర్వదర్శియగును.
క్రమమైనబుద్ధి, క్రమమైనజ్ఞానము, క్రమమైననడత, యీ మూటివలనను
అంతరాయములు తగ్గిపోవును. (౭) నింద్యమైన పనులను మానుటయు
క్రమమైననడత. (౮) కష్టములన్నిటిని ఓర్పుతో సహించుటయే క్రమమైన
జ్ఞానము. (౯) కష్టములను గురించి జైనుఁడుచెప్పినదానిని అంగీకరించుట
క్రమమైనబుద్ధి (౧౦) తప్పులు, ఇచ్ఛలు మొదలగువానిని వశపఱచుకొనిన
ఆత్మ సర్వదర్శియయిన జైనుఁడగును. అట్టి జైనులు ఒకరితరువాతనొకరు
సర్వదా వచ్చుచుందురు. ఈ జైనులద్వారా నేర్చుకొనుటవలనను, వారిగ్రం
థములను విశ్వసించుటవలనను, మానవులు క్రమమయినబుద్ధిని, క్రమమయిన
జ్ఞానమును, క్రమమయిన నడతను, పొందుదురు. (౧౧) సంపూర్ణత్వము నా

ముకలదని యిది యు ... చెప్ప ...
...దువలన పదార్థముయొక్కయు, ఆత్మయొక్కయు, ఉనికినిగురించి చెప్పిన
...సంగతియైనను ఒకవిధముగ నిజమని వారి యభిప్రాయము. దీనికి దృ
...ంతము. రూపమునుబట్టి విచారించగా, పదార్థమునకు ఉనికిలేదు. మనవి
...శ్యమగు పదార్థములు చేయఁబడిన వివిధపరమాణువులఁబట్టి విచారింపగా
పదార్థమునకు ఉనికిగలదు. దీనికి నిదర్శనము:—ఘటము శాశ్వతపదార్థము
కాదు. దానిని ఘటాకారములోనుంచిన పరమాణువులు శాశ్వతములు.
(...) ఈమతావలంబకులైన జైనులు శ్వేతాంబరులని, దిగంబరులని, ద్వివి
ధ... మొదటివారు భిక్షవలన జీవించుదురు. వెండ్రుకలను తీసివేయుదు
... ఓర్పుగలిగియుందురు. ఏకాంతముగా నుండఁగోరుదురు. రెండవతెగవా
... వెండ్రుకలను దీయుదురు. హస్తములందు నెమలియీకల నుంచుకొని
...ందరు. దాతయింటివాకిట నిలుచుండియె నీటినిగాని అన్నమునుగాని చే
...లోనుంచుకొని పుచ్చుకొనెదరు. వీరు స్త్రీలు గోప్యజ్ఞానమును బడయఁజా
...రని చెప్పెదరు. మొదటితెగవారందుకు భిన్నముగా జెప్పుదురు.

సాంఖ్యమతము.

కపిలకృతంబైన నాస్తికసాంఖ్యమని, పతంజలికృతంబైన యాస్తిక
సాంఖ్యమని, సాంఖ్యమతము ద్వివిధము. క్రీస్తునకు పూర్వము ఏడవశతా
బ్దమునో, లేక ఎనిమిదవశతాబ్దమునో, కపిలుఁడు జనించెను. సంఖ్యయనువి

ఖ్యపదమునుండి సాంఖ్యము అను పదము పుట్టినది. కపిలునిచే స్థాపింపఁబడిన మ
త సిద్ధాంతము లెవ్వియనగా:—(౧) లేని దానిని సృజించుట గాని ఉన్న దానిని నశిం
పఁజేయుట గాని లేదు. లేని దేవిధముగానును సృజింపఁబడఁజాలదు. ఏలయనగా,
ఉన్న వస్తువును బొత్తిగా నశింపఁజేసినట్లు గాని లేక లేని దానిని సృజించినట్లు గా
నిఎవరును చూచియుండలేదు. (౨) ప్రత్యక్షప్రమాణము, అనుమానప్రమాణ
ము, శబ్దప్రమాణము అని ప్రమాణము త్రివిధము. ప్రత్యక్షప్రమాణమువలనఁ
దెలియఁదగినచోట దానిద్వారా దెలియఁబడఁజాలని పదార్థము బొత్తిగా లేన
టులే. ప్రత్యక్షప్రమాణమునకు బాధకము. (అ) ఇంద్రియనాశనము. (ఆ) ఎదో
యొక ఇంద్రియేచ్ఛ మనస్సు నాక్రమించుకొనుట. (ఇ) సూక్ష్మత. (ఈ) దూర
ము. (ఉ) సామీప్యము. (ఊ) మహత్తు. (౩) ప్రకృతి, (ఉపాదాన కారణము),
పురుషుడు (ఆత్మ), అను రెండు వస్తువులే సృజింపఁబడనివి. ప్రకృతి వృద్ధినొందుట
కు గాని క్షీణించుటకు గాని శక్తిగలిగియున్నది. ఆత్మకట్టిశక్తిలేదు. వేర్వేరుగ
జనించిన ఆత్మలనేకములు గలవు. (౪) ప్రకృతి, సాంఖ్యుల సిద్ధాంతప్రకారము
పరమాణువుల సముదాయము గాదుగాని సర్వవ్యాపకత్వము గలది. సత్వరజస్త
ముల నెడి మూడు గుణములను గలిగియున్నది. సత్వమనగా సుఖము, యోగ్యత
ము. రజస్సనగా చులుకుతనము, దుఃఖము. తమస్సనగా మోటుతనము, ఉపేక్ష.
ఈ ప్రపంచము ఈ మూడు గుణములను కలిగియున్నది. అపరిమిత విధములై
న స్థితులందున్నప్పటికిని ప్రతివస్తువును ఆగుణములను కలిగియున్నది. దీనికి
దృష్టాంతము:—ఒకడు తనకొక జాడి దొరికిన సంతోషించును. దానినితనదగ్గ
రనుండి యితరులు తీసికొనిరేని దుఃఖమును పొందును. దానియక్కఱలేనివా
డు ఉపేక్షచేయును. (౫) ప్రకృతి, పురుషుఁడు కలిసినపుడు (అట్లు కలియుట
ఆకస్మికముగా సంభవించును.) మహత్తు లేక తెలివి జనించును. అది ఆత్మయొ
క్కయిష్టానుసారముగ కాదు. ఏలననఁగా.—ఆత్మకు ఇచ్ఛలేదు. అవి రెండు
సమీపించినందుననే కలుగుచున్నది. చలింపని సూదియంటురాతిని సమీపిం
చినపుడు ఇనుము చలించినట్లుగానే ప్రకృతి ఆత్మను సమీపించినపుడు జ్ఞానము
పుట్టును. అనఁగా జ్ఞానమనునది యొక పదార్థము. అది ఆత్మ, ప్రకృతితో క
లిసినపుడు కలుగును. (౬) ప్రపంచమునందు ఉద్దేశము కనఁబడుచు
న్నది. గనుక జ్ఞానముతో దాని నుద్దేశించినవాఁడున్నాఁడనుటకు వీలులేదు.
ఒకయింటి సామగ్రులన్నియు క్రమముగా నేర్పఱుపఁబడినపుడు ఆసామగ్రులు
తమంతట తాముకలిసి గృహము కాఁజాలవు. గనుక శిల్పి చేసినట్లొప్పుకొనుట
వాస్తవమే. రసవాదపదార్థము లితరకర్తతో సంబంధము లేకయే కొ
న్నియాకారములగునటులు, అవయవపదార్థములు తమంతట తాముకలిసి

మనన, ధ్యానములవలన సిద్ధించును. తనతప్పులను తనభర్త
చిన్నయెడల స్త్రీ వానిసమీపమున కెటులపోనుద్దేశింపదో, లేక వేషము
న స్త్రీ తన భాగమునాడి నాట్యస్థలమునుండి యెటులపోవునో, ఆవిధ
గానే తనతప్పిదముల నాత్మ కనుగొనగానే ప్రకృతి దానినుండి విడిపించు
కొనును. (౮) ప్రకృతివలన మొదటజనించినపదార్థము మహత్తని లేక తెలివిఅని
దివరకే చెప్పియున్నాను. ఆ మహత్తునుండి అహంకారము, (నేనుఅని
యుట). అహంకారమునుండి తన్మాత్రములును, (శబ్ద, స్పర్శ, రూప,
, గంధములు పంచతన్మాత్రములు). ఇంద్రియములును ; (త్వక్, చక్షు,
త్ర, జిహ్వ, ఘ్రాణములను జ్ఞానేంద్రియములయిదు. వాక్పాణిపాద
యూపస్థములను కర్మేంద్రియములయిదు. మనస్సుతోఁగూడ నేకాదశేం
యములనంబడును). ఇంద్రియములనుండి సూక్ష్మభూతములును, వానినుం
స్థూలభూతములును, జనించెను. మహత్తునుండియు, అహంకారమునుం
ను, భూతములు జనించెనని చెప్పినపుడు మనకు వెలుపలనుండిన ప్రపం
ు కొద్దిగానున్నను, ప్రపంచము మనలోనే సృష్టియైనదనియును, మన
యూహ ప్రపంచము మనయూహలోనే యున్నదనియును, వారి తాత్ప
ముగా నేను భావించుచున్నాను. (౯) ప్రతిజన్మమునందు సంచరించుచున్న
స్థూలశరీరముగాక సూక్ష్మభూతములచేఁజేయబడిన లింగశరీరము ఒకటి
ను. ప్రకృతిని సంపూర్ణముగా త్యజించువఱకు అనఁగా మోక్షము లభిం
వఱకు, లింగశరీరము ఆత్మననుసరించియుండును. (౧౦) బాధ సంపూర్ణ
గా నశించెనేని మానవునికి సంపూర్ణాంతము కలుగును. ఆత్మ ప్రకృతిని
పూర్ణముగా త్యజించినపుడు తానుగానుండి ఏపనినిచేయక శాశ్వతమైన
్దిని అనుభవించుచుండును. సన్మార్గప్రవర్తనవలనగాని లేక మతకర్మ
ను చేయుటవలనగాని ఇట్టి ముక్తిదొరకదు. సాంఖ్యమతజ్ఞానముకలిగి
గానే దొరకును. కపిలుఁడు వేదములను బొత్తిగా నిర్లక్ష్యము చేయ
గాని వానిని పొరపాటు లేనివానినిగా తలఁచియుండలేదు.

ఆస్తికసాంఖ్యమతము.

ఈ మతస్థాపకుఁడు పతంజలి. ఈయన క్రీస్తుకు పూర్వము ౨౦౦
త్సరములక్రిందట జీవించియుండెను. నాస్తికసాంఖ్యులు చెప్పునట్లుగా
ంపఁబడిన పదార్థములు రెండుగావనియు, భగవంతుడు, ఆత్మ, ప్రకృ
అని మూడుపదార్థములనుటయందే ఆస్తిక నాస్తికసాంఖ్యులకు భేదము.
ంతుడు ప్రకృతివలన చలించువాఁడుగాఁడు. ప్రకృతినికలియుటచే జనిం

యామము. (౫) ప్రత్యాహారము. (౬) ధారణము. (౭) ధ్యానము. (౮) సమాధిఅనునీ యోగసాధనములగు యెనిమిదింటిని వాడుక చేయవలయును. యోగ మేవిధమున చేయవలయునో యదివివరముగా వ్రాయఁబడియున్నది. యోగాభ్యాసము చేయువాడు సన్మార్గమును, బాధ పెట్టకుండుటయును. నిజమును, (కామాది నిగ్రహమును), దొంగిలింపకుండుటయును, పరధనాపేక్ష లేకుండుటయును, వేదవాక్యములను చదువుటయు, పవిత్రత, తృప్తి తపస్సు, తన్ను వశపరచుకొనుట, వీనిని సంపాదించుచు, తనమనస్సును బ్రహ్మమందు లియ్యముచేయవలయును. లాభమునుకోరి యీవిధముగా యోగభ్యాసము చేసినవారికి గొప్పలాభములను, దేనిని కోరక చేసినవారికి శాశ్వత మోక్షమును యోగమిచ్చును.

అద్వైతమతము.

ఈమతస్థాపకుఁడు శంకరాచార్యులు. ఈయనక్రీస్తుశకము ఎనిమిదవ శతాబ్దమునజీవించియుండెను. ఈమతసిద్ధాంతంబులెవ్వియనఁగా —(౧) సమయుష్ఠి ఉనికిగలిగిన, పదార్థ మొక్కటియే. అది బ్రహ్మము. కేవలజ్ఞానాన [illegible] సలము [illegible] సన్నా [illegible] ము చేతగాని హద్దుకలిగి [illegible] తత్వ (స్త్రీ) (ఉత్తరమీమాంస) మునకు [illegible] (౨) మాయ [illegible] మాయగా [illegible]

యముసందును మాయ నివసించియున్నది. అయితే, ప్రథమపురుషునియందుం
డిన మాయ సత్వగుణమునే గలిగియుండి, "మాయ" అనఁబడుచున్నది. మాన
వహృదయమునందలి జీవముతో కలిసియుండిన మాయ మిగిలిన రజస్తమో
గుణములను రెంటినిఁ కలిగినదై "అవిద్య" అనఁబడుచున్నది. (౭) జీవుడు అవిద్య
తోఁ గలిసియున్నవఱకు ఉనికిగల సత్వపదార్థమునకును, తానుచూచుచున్నట్టి
యితరసకలపదార్థములకును, తానుభిన్నమని భావించును. (౮) అవిద్య జ్ఞానము
చేత నశింపఁజేయబడును. ధ్యానము, పాపకృత్యములు చేయకుండుట, సంధ్యావం
దనాదికర్మలను చేయుట, మొదలుగాఁగలకృత్యములవలన జ్ఞానములభించును.
అవిద్య నశించినట్టుగానే జీవునకు బ్రహ్మైక్యముగలుగును. ఇదియే మోక్షము.
(౯) అవిద్యననుసరించియున్నవరకు తనకుదృశ్యమగుపదార్థము సత్యమనితల
చి పురుషుడైవముండినటుల నడచుట ప్రతిమానవునికివిధి. సత్యము తెలిసినత
రువాతనే ద్వైతాభిప్రాయము నశించును. (అనగా ద్వైతపదార్థమునందలి
విశ్వాసము నశించును).

రామానుజమతము.

క్రీస్తుశకము పదుమూన్ద్రవ శతాబ్దమునం దవతరించిరిదు నాస్తి
క్యుల సిద్ధాంతంబుగాక సూక్ష్మభూతములచేఁ జేయబడిన లింగశరీరము ఒకటి
యూఁడుపద్ర్యాత్మ సంపూర్ణముగా త్యజించువఱకు అనఁగా మోక్షము లభిం
చువఱకు, లింగశరీరము ఆత్మననుసరించియుండును. (౧౦) బాధ సంపూర్ణ
ముగా నశించెనేని మానవునికి సంపూర్ణాంతము కలుగును. ఆత్మ ప్రకృతిని
సంపూర్ణముగా త్యజించినపుడు తానుగానుండి ఏపనిని చేయక శాశ్వతమైన
విమ్మదిని అనుభవించుచుండును. సన్మార్గప్రవర్తనవలనగాని లేక మతకర్మ
ములను చేయుటవలనగాని ఇట్టి ముక్తిదొరకదు. సాంఖ్యమతజ్ఞానముకలిగి
నట్టుగానే దొరకును. కపిలుఁడు వేదములను బొత్తిగా నిర్లక్ష్యము చేయ
లేదుగాని వానిని పొరపాటు లేనివానినిగా తలఁచియుండలేదు.

ఆస్తికసాంఖ్యమతము.

ఈ మతస్థాపకుఁడు పతంజలి. ఈయన క్రీస్తుకు పూర్వము ౨౦౦
సంవత్సరముల క్రిందట జీవించియుండెను. నాస్తికసాంఖ్యులు చెప్పినట్టుగా
గ్రహింపఁబడిన పదార్థములు రెండుగావనియు, భగవంతుడు, ఆత్మ, ప్రకృ
తి, అని మూడుపదార్థములనుటయందే ఆస్తిక నాస్తికసాంఖ్యులకు భేదము.
భగవంతుడు ప్రకృతివలనచలించువాఁడుగాఁడు. ప్రకృతినికలియుటచే జనిం
చిన ఆత్మయొక్క బాధను తప్పించ శక్తిగలిగియున్నాడు. దీనికొఱకు మాన
వుడు? (౧) యమము. (౨) నియమము. (౩) ఆసనము. (౪) ప్రాణా

యామము. (౫) ప్రత్యాహారము. (౬) ధారణము. (౭) ధ్యానము. (౮)
సమాధిఅనునీ యోగసాధనములగు యెనిమిదింటిని వాడుక చేయవలయును.
యోగ మేవిధమున చేయవలయునో యదివివరముగా వ్రాయబడియున్నది.
యోగాభ్యాసము చేయువాడు సన్మార్గమును, బాధపెట్టకుండుటయును.
...జమును, (కామాది నిగ్రహమును), దొంగిలింపకుండుటయును, పరధనా...
పేక్ష లేకుండుటయును, వేదవాక్యములను చదువుటయు, పవిత్రత, తృప్తి,
తపస్సు, తన్ను వశపరచుకొనుట, వీనిని సంపాదించుచు, తన మనస్సును
బ్రహ్మమందు లియ్యముచేయవలయును. లాభమునుకోరి యీవిధముగా యో
గభ్యాసము చేసినవారికి గొప్పలాభములను, దేనిని కోరక చేసినవారికి శాశ్వ
తమోక్షమును యోగమిచ్చును.

అద్వైతమతము.

ఈమతస్థాపకుడు శంకరాచార్యులు. ఈయన క్రీస్తుశకము ఎనిమిద...
శతాబ్దమునజీవించియుండెను. ఈమతసిద్ధాంతంబులెవ్వియనగా —(౧) సత్య
మయిన, ఉనికిగలిగిన, పదార్థమొక్కటియే. అది బ్రహ్మము. కేవలజ్ఞానానంద
...[illegible]...ము చేతగాని పొందుకలిగిన...
గాదు. మిగిలిన పదార్థము అసత్యము, మిథ్యాభూతము. (౨) మాయ బ్ర...
...కల్పితము. అగ్నియొక్క గుణమగ్నికానటుల బ్రహ్మము మాయగాదు.
...దిలేనివస్తువుగాదు. లేక, ఉనికిగలసత్యపదార్థమును గాదు. ...[illegible]...
...టకు సాధ్యముగానిది. (౩) మాయ, సత్వ, రజ, స్తమములను మూడు గు...
...లను; వృద్ధిపొందగలిగినట్టియు, భ్రమపుట్టించునట్టియు రెండు శక్తులను
...లియున్నది, దానికిగలమొదటిశక్తివలనకొద్దివస్తువు గొప్పదిగాకనబడును.
...ంపవచ్చానివలన త్రాడునుజూచి పాము అని తలంచునటుల ఒక వస్తువు మఱి
యొకవస్తువుగా భావింపబడును. (౪) బ్రహ్మముమాయతోగలిసియొక ప్రధా...
...పురుషుడగును. ఆసత్యపదార్థమునందంతయుమాయనివసించియుండెదుగా...
యొక భాగముననుండును. (౫) "నేను అనేకములుగా మారుదునుగాక" అ...
ఆ ప్రధానపురుషుడు తలంచి ప్రపంచమునుసృజించెను. అగ్నినుండి నిప్పుర...
...బైలుదేరునట్లుగా ప్రకాశించని ఆ సత్యపదార్థమునుండి వివిధమైన చేతనా...
...న పదార్థములుపుట్టెనవి. బ్రహ్మము ఈ ప్రపంచమునకు ముఖ్యకారణము
...కార్యనిర్వాహక కారణమునుఅయియున్నది. వస్త్రమునందున్నలి దారము
...వస్త్రమునకు ముఖ్యకారణముగానుండి దానియందుండునట్లుగానే బాహ్య
మైన ఆబ్రహ్మము సమస్తమునకు ముఖ్యకారణమై సమస్తమునందున్నది. (౬

యమునందును మాయ నివసించియున్నది. అయితే, ప్రథమపురుషునియందుం
డిన మాయ సత్వగుణమునే గలిగియుండి, ‘‘మాయ’’ అనఁబడుచున్నది. మాన
వహృదయమునందలి జీవునితో కలిసియుండిన మాయ మిగిలిన రజస్తమో
గుణములను రెంటినిఁ కలిగినదై ‘‘అవిద్య’’ అనఁబడుచున్నది. (౨) జీవుడు అవిద్య
తోఁగలిసియున్నవఁడగుటనికిగల సత్యపదార్థమునకును, తాను చూచుచున్నట్టి
యితరసకలపదార్థములకును, తానుభిన్నమని భావించును. (౩) అవిద్య జ్ఞానము
చేత నశింపఁజేయబడును. ధ్యానము, పాపకృత్యములు చేయకుండుట, సంధ్యావందం
నాదికర్మలను చేయుట, మొదలుగాఁగల కృత్యములవలన జ్ఞానము లభించును.
అవిద్య నశించినట్టుగానే జీవునకు బ్రహ్మైక్యము గలుగును. ఇదియే మోక్షము.
(౪) అవిద్యననుసరించియున్నవరకు తనకు దృశ్యమగు పదార్థము సత్యమని తల
చి పురుషుడై వముండినటుల నడచుట ప్రతిమానవునికి విధి. సత్యము తెలిసిన త
రువాత నే ద్వైతాభిప్రాయము నశించును. (అనగా ద్వైతపదార్థమునందలి
నమ్మకము నశించును).

రామానుజమతము.

క్రీస్తుశకము పదుమూడవ శతాబ్దమునం దవతరించిన
ర్యుల సిద్ధాంతంబులెవ్వియనఁగా:— (౧) ఆత్మ, ప్రకృతి, భ
మూడుపదార్థములుగలవు. పరమాత్మ సర్వవ్యాపి గనుక జీవాత్మ, ప్రకృతి
కలిసినదానియందుం మన్నాఁడు. సృష్టికిపూర్వము అనంతములైనయాత్మలును,
ప్రకృతియు, నామముచేత గాని రూపముచేత గాని విభజింపశక్యములు గానివై
యగోచరములు గానుండెను. ఆత్మను ప్రకృతిని గోచరముగాఁజేయుటయే
సృష్టియనఁబడుచున్నది. సృష్ట్యంతమున నవి తమ పూర్వస్థితికిమాఱును.
(౨) ఆత్మ పరమాత్మకంటె భిన్నమైనది. దానికిపుట్టుకలేదు. దానికి పుట్టుకలే
నందున చావును గలిగియుండదు. శరీరమునశించినపుడదినశించదు. అది యణు
ప్రాయము. వెంట్రుకయొక్క శతభాగమును నూఱుభాగములుగాఁజేసిన
ట్టులైన నచ్చుభాగములలో ఆత్మయొకభాగమని చెప్పవచ్చును. అయినప్పు
టికిని అదిఅనంతము గానుండగలదు. ఆత్మ అంతములేని నిర్మలజ్ఞానమునుకలిగి
యున్నదిగాని అనాదినుండి మాయచేకప్పఁబడియున్నది. దాని కర్మములను
బట్టి లేక దాని గుణములనుబట్టి దానిజ్ఞానము సంక్షేపమునుగాని వృద్ధినిగాని
పొందుచుండును ఈలోకమునందును పరలోకమునందును తన పుణ్యపాప
కర్మములకుదగినట్టి సుఖదుఃఖముల ననుభవించినపిమ్మట దానికి భగవజ్ఞాన
ముగాని లేక వైకుంఠప్రాప్తిగాని కలుగును. వైకుంఠమునకుఁబోయిన ఆ
త్మ యెన్నటికిని తిరిగిరాదుగాని అచ్చటనే ఒకదివ్యశరీరమును కలిగియు—

ఈ భగవత్సేవ చేయుటచేఁగలుగుసుఖము ననుభవించుచుండును. (3) వాసుదేవుఁడు సుగుణములను గలిగియుండిన పరమాత్మ. లోకములకు వా[illegible]వమయిన కారణము. ఆత్మలకు ప్రాణధారకము. అర్చ, విభవ, వ్యూహ, సూక్ష్మ, అంతర్యామి, యని వాసుదేవుఁడు పంచాకారములను కలిగియున్నాఁడు. అర్చయనఁగా పూజింపఁదగినవిగ్రహము. విభవమనఁగా రామావతారము కృష్ణావతారము మొదలుగాఁగల అవతారములు. వ్యూహమనఁగా వాసుదేవ, సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధ మొదలగు నామముల చేఁబ్రకా[illegible]. సూక్ష్మమనఁగా స్థూలముగానుండకుండుట. అంతర్యామియనఁగా సర్వాత్మలలోపల నివసించియేలుచుండుట. వాసుదేవుని పైనుదహరించిన యాకారములుకలవానినిగాఁదలంచి పూజింపవలయును. మొదటియాకారమననుసరించి పూజించుటవలన ఆత్మయొక్క మోక్షమునకు విరోధమైన పాపములనేకములు నశించిపోవును. రెండవ యాకారమునసుసరించి పూజించు సమర్థత గలుగును. (అ) దేవాలయపు వాకిటికి ఊడ్చుట, అలుకుట. (ఆ) పూజార్హములైన గంధ పుష్పములను సిద్ధముచేయుట. (ఇ) దేవతలకు నైవేద్యముచేయుట. (ఈ) వేద మంత్రోచ్చారణము చేయుట. (ఉ) దేవతాస్తోత్రపాఠము. ఈయైదువిధములు పూజయనఁబడుచున్నవి. అట్టిపూజలనను, దాని చేయుటచే కలుగు జ్ఞానమువలనను, దృశ్యమగుచుండిన ప్రపంచము అదృశ్యముగాఁగనఁబడును. పరమాత్మ తనదాసునికి ఆనందరూపమైనట్టియు అమృతమైనట్టియు తనలోకమునిచ్చును. అచ్చటనుండి మరలివచ్చుటలేదు. పవిత్రమైన వైదిక కర్మములను జేయుటచేతనే మోక్షము లభించును. ఆకర్మములను జేయుటవలన ఇంద్రియ వశీకరణము, భగవంతుని తెలియవలయునను కోరిక, కలుగును. కర్మములు, బ్రహ్మజ్ఞానము, [illegible] సమర్థత. జ్ఞానము భక్తిని గలుగఁజేయును. (అ) వివేకము, (ఆ) విమోకము, (ఇ) అభ్యాసము, (ఈ) క్రియ. ఈ నాలిగింటిద్వారా భక్తికలుగును. వివేకమనఁగా దేహాత్మాది విభేదజ్ఞానము. విమోకము అనఁగా, ఇంద్రియ వ్యాపారములందు ఆసక్తిలేక యేకాంతముగా ధ్యానము చేయుట. కర్మములనుచేయక జ్ఞానముద్వారాగాని భక్తిద్వారాగాని మోక్షము లభించదు. కర్మసహితమైనభక్తిగలిగి జ్ఞానమువలన మోక్షము సిద్ధించును. [illegible]గా నాలోచించిన జ్ఞానము, భక్తి, కర్మములు ఈ మూఁడును [illegible]. వేదాధ్యయనమువలనగాని, జ్ఞానమువలనగాని, పాండిత్యమువలనగాని పొందశక్యముగాని భగవంతుని నిర్హేతుక జాయమాన కటాక్షమువలననే వానిని పొందవలయును. భగవంతునియందెవరికిష్టమో వారే భగవంతుని పొందుచున్నారు. [illegible] ద్వైతముగాఁ

గనఁబడుచున్నను ఈమతము విశిష్టాద్వైత మనఁబడుచున్నది. [illegible]
ఆకారములందు ప్రపంచమున ధిష్ఠించియున్న విశిష్టమును సమత్వమును కలిగియుండునని చెప్పనపుడది ద్వైతముగాదు. ఇట్టి సమత్వమును [illegible] స్వీకొనని మతములేదుగాని వేదమునందెచ్చటగాని ద్వైతమునను వ్యతిరిక్తముగాఁ జెప్పబడినయెడల దానికర్థమిదిగాని ఆత్మ [illegible] ప్రకృతి [illegible] గాని, భగవంతునికిని ఆత్మకునుగాని, సమత్వముగలదను భావముగాదని సూచించుటకె చెప్పఁబడెను.

మాధ్వమతము.

అనేకావలంబకులను గలిగిన యీ మత [illegible]
ను లేక పూర్ణప్రజ్ఞుఁడు వాయుదేవుని మా [illegible]
చున్నారు. ఆయన క్రీస్తుశకము పదుమూడవ [illegible]
మతమునకు ద్వైతమని పేరు. (౧) భగవంతుఁడు [illegible]
న్నుఁడు. (౨) భగవంతుఁడు ప్రకృతికంటెను భిన్నుఁడు [illegible]
యొక ఆత్మకంటె భిన్నము. (౪) ఆత్మ ప్రకృతికంటె భిన్నము. [illegible]
తియొక్క భాగము మఱియొక భాగముకంటె భిన్నము. [illegible]
ము. ఈ మతసిద్ధాంతంబు లెవ్వియనఁగా:—

(క) భగవంతుఁడు, ఆత్మ, ప్రకృతి, ఈ మూఁడును [illegible] శాశ్వతపదార్థములు. (ఖ) విష్ణువు సర్వశక్తిగల [illegible] స్వతంత్రముగలవాఁడు. ఆత్మలు, ప్రకృతి, [illegible] వేసికొనియున్నవి. (గ) ఆత్మలు అణుప్రమాణములు, [illegible] గానున్నవి. (ఘ) ఒక మహాప్రళయము [illegible] వచ్చువరకు ప్రపంచములు పుట్టుచున్నవి. [illegible] గలవు. (ఙ) ఒక మహాప్రళయమునకును మఱియొక [illegible] ల మధ్యకాలమునందు ప్రపంచములో [illegible] ఆత్మలలోనుండి కొన్నియాత్మలను భగవంతుఁడు [illegible] డును. (చ) ఆత్మలు తమ పుణ్యపాపకర్మములను [illegible] మఱియొక శరీరమునకును, ఒక ప్రపంచమునుండి [illegible] బోయి సుఖదుఃఖముల ననుభవించుచుండును. [illegible] గాని లేక శాశ్వత నరకమునకుగాని పోవును. [illegible] పుక చావులుగలవు. (ఛ) ఆత్మయొక్క [illegible] మట్టి, మానవులందఱియొక్కయు [illegible]

త్కృపవలన కలుగుచున్నది. ఆయనయొక్క సర్వోత్కృష్టతను గుర్తించిన వానికే భగవత్కృప కలుగును. (జ) భగవత్ జ్ఞానముద్వారా ఆత్మలు ఆయనకృపను పొందుట నిజమైనను, ఆత్మలు కొన్ని మంచి స్వభావముగలవిగాను, కొన్ని దుష్ట స్వభావముగలవిగాను, కొన్నిమిశ్ర స్వభావముగలవిగాను, ఉండుటచేత, ఆ జ్ఞానమును పొందుట అన్ని యాత్మలకును సాధ్యముగాదు. మంచియాత్మలు జ్ఞానమునుపొంది భగవత్కృపను సంపాదించుకొనును. చెడుఆత్మలు చెడుకార్యములనుచేసి నరకమునకుఁబోవును. మిశ్ర స్వభావముగలయాత్మలు పుట్టుచు చచ్చుచుండును. వాని స్వభావమును మార్చుటకు భగవంతునికి శక్తిగలదు. ఐన నట్లుచేయుట కాయనకిష్టములేదు. (ఝ) సర్వశక్తిగల భగవంతుడైన విష్ణువును సేవించుటవలన ఆత్మలు భగవత్ జ్ఞానమును పొందును. ఆసేవమూడువిధములుగానున్నది.

(౧) జ్ఞాపకార్థముగా విష్ణువుయొక్క ఆయుధములను శంఖచక్రాంకితములను వేసికొనుట.

(౨) పరమప్రభువుయొక్క నామమును సదాజ్ఞాపకముంచుకొన [illegible] తులు మొదలగు వారిని కేశవ మొదలగు నామములచేఁబిలుచు [illegible]

[illegible] కృత్యములగు, (అ) సత్యవాదిత్వము, (ఆ) [illegible]

[illegible] మగువిద్య, (ఈ) పవిత్రమైనచదు [illegible]

శరీరకృత్య [illegible] దుర్బలులగా [illegible]

[illegible]ట. (ఋ) నిరుపేదలను దుర్బల [illegible]

మానసకృత్యములగు, (ౠ) దయ, ([illegible]) [illegible] [illegible]

ములను చేయుటయందా తురత. అనునీపదివిధముల ప్రా [illegible] నది.

(ఞ) మొదట సర్వాధికారియగు విష్ణువు, తరువాత లక్ష్మి, తరువాత బ్రహ్మ, వాయువు, తరువాత బ్రహ్మభార్య, తరువాతవాయువభార్య, తదనంతరము గరుడుఁడు, తరువాత ఆదిశేషుఁడు, తరువాత [illegible] ఈ ముగ్గురిభార్యలు, తరువాత ఇంద్రుఁడు మొదలగువారు. హెచ్చుతగ్గులు దేవతలలో కలదని తెలియుట స్వర్గమును [illegible] త్యము. (ట) (౧) భగవంతునికిని ఆత్మకును; ఆత్మకును ప్రకృతి [illegible] గాఁగల పంచభేదములను నమ్మనవుడును, (౨) విష్ణుదేవునికి [illegible] ని నమ్మునవుడును, (౩) విష్ణువు సంపూర్ణుఁడు కాఁడని నమ్మునవుడు [illegible] వునకు సమానులుగలరని నమ్మునవుడును, (౪) విష్ణువునకంటె గొప్ప [illegible] వని నమ్మునవుడును, (౫) ఒక యవతారమునకునుమఱియొక య [illegible] కును భేదముగలదని నమ్మునవుడును, (౬) విష్ణువునకు జనన మరణము

ు నమ్మినప్పుడును, (౮) విష్ణుభక్తుల నసహ్యించుకొనపుడును, (౯) పవిత్రమైన గ్రంథములు నిందించినప్పుడును, ఆత్మలు శాశ్వతనరకమునకుఁబోవును. ఆత్మలు శాశ్వతనరకమునకుఁబోవుటకు ఈ గుణములన్నియుఁగలియవలయును. (౫) ఈ ప్రపంచమునందు భేదము కలిగినట్లే సుగుణమునకుఁదగిన సుఖములు స్వర్గమునందును, దుర్గుణమునకుఁదగిన బాధలు నరకమునందును, తారతమ్యమును కలిగియుండును. ఇవిగాక సత్పురుషు లవలంబింపవలసిన యల్పవిషయము లనేకములుగలవు. ఇప్పుడు చెప్పినవి ముఖ్యములైనవి.

వల్లభమతము.

క్రైస్తవశకము పదియైదవ శతాబ్దమునందు కృష్ణుని యవతారముగా ...ంచినటులుఁదలఁచఁబడు వల్లభాచార్యునిచే నీమతము స్థాపింపఁబడినది. ఈ మతముయొక్క ముఖ్యసిద్ధాంతంబు లెవ్వియనఁగా — (౧) భగవంతుడను కృష్ణుడు, సత్తనియు (ఉనికి), చిత్తనియు (జ్ఞానము), ఆనందమనియు, త్రివిధము. (౨) పదార్థము సత్తుయొక్క భాగము. ఆత్మ చిత్తుయొక్క భాగము. (౩) ఆత్మలనేకములుగలవు. (౪) కృష్ణుని యాజ్ఞవలన ఆత్మ దేహమునఁబ్రవేశించి తననిజమైన జ్ఞానమును మఱచుచున్నది. అయితే ఆయన దయవల్ల తన జ్ఞానమును తిరిగి పొందినదై, కృష్ణుని సన్నిధానమునకుఁబోయి, ఆయతో సదానివసించి, నిత్యపదవిని బొందుచుండును. అది కృష్ణుని చేరును గాని ఆయనలో ఐక్యముగాదు. (౫) కృష్ణుని కృపను బడయుటకును, పరపదమును బొందుటకును, ఆయనయందలి భక్తియే కారణము. భక్తినిగలిగినవారు, శాంతము, దాస్యము, సఖ్యము, మాధుర్యము లేక మోహము అనెడు నాలుదశలను పొందవలయును. మాధుర్యమెట్టిదనఁగా, కృష్ణునియ... పు గోపికాస్త్రీలకుగలిగిన ప్రేమవంటిది. (౬) గోకులవనమున స్త్రీ, పురుషులు గాగాని, పుష్పములు గాగాని ఆకారములు ధరించి సేవించినజనులు పుష్టిమార్గము ననుసరించినవారై ఒకతరప... ఖ్యమునకు తగియుందురు. భాగవతమునుచదివి తాముపూజించు ప్రతిమనెప్పుడును కృష్ణుని యొప్పుకొనినవారు మర్యాదికులనఁబడినవారై కొద్దితర స్వర్గమునకు అర్హులగుదురు. (౭) వల్లభాచార్యులవారు సన్యాసాశ్రమ నంగీకరింపలేదు. కృష్ణుని పూజించుటకు, నుపవాసములు, అహంకారమునణఁచుట, ఇంద్రియవశీకరణము, అవసరము కావనియును, ప్రపంచమునందలి యోగ్యపదార్థములు అనుభవమునకుద్దేశింపఁబడినవనియును ఆయ తాత్పర్యము.

శాక్తేయము.

ఈ మతము చాలా పురాతనమయినది. ఇది దక్షిణహిందూదేశ విస్తారవ్యాపకము కలిగియున్నది. దానిసిద్ధాంతంబు లెవ్వియనఁగా — ఉనికిగల సమస్తమునకు శక్తియాదికారణమైయున్నది. (౨) సంఖ్య దపరిమితమైన జీవాత్మలు ఆదిశక్తియొక్క తేజస్సులైయున్నవైనను యుపులోనై దానికంటె తాము భిన్నమని తలఁచుచున్నవి. (౩) జీవ స్థములును,నిర్జీవపదార్థములును,పూర్వజన్మకర్మములకుఁదగిన యాత్మలను యున్నవి. ఆత్మము,కర్మము,అనాదియైయున్నది. (౪) ఆత్మలు ఒకశరీరమ డి మఱియొకశరీరమును పొందుచుండును. అయితే, మానవశరీరమును దినతరువాతనే వాటికిస్వర్గముదొరకును. (౫) స్వర్గమును బొందుటకు ఆది కిటములుగా స్త్రీలను మానవులు పూజింపవలయును. వారికసౌఖ్యముని దానిని చేసినిజేయఁగూడదు. స్త్రీని పుష్పముతోనైనను కొట్టఁగూడదు మెయొక్క ప్రతియవయవమును తమమతమునందు విధించినప్రకారము జించి,అన్నమును,సారాయిని,ఆమెకిచ్చి, తానుభుజించి, తరువాత యా ను భోగింపవలయును. అట్టిపూజ యీలోకమునందును, రాఁబోవులో [illegible]ును. (౬) స్త్రీలనీప్రకారము పూ [illegible] సునఁబడు లోకమునకుఁబోవును. అ [illegible]యుకంటె భిన్నమైన పదార్థములేదు. ఆసుఖము స్త్రీసంభోగసు తోసమానముగను, కల్లు, సారాయము, త్రాగుటవలన కలుగు సుఖము విగను, ఉండును. (౭) ఉపవాసముండుటవలనగాని స్నానముచేయుట గానిబలియిచ్చుటవలనగాని ప్రార్థనలుచేయుటవలనగాని కర్మములుచే టవలనగాని లేక తమమతమునందువిధించిన ప్రకారముగాగాక యిత గా కల్లుత్రాగినగాని ఆహారముభుజించినగాని స్త్రీసంభోగముచేసినగా యోజనములేదు. (౮) తమమతమునందు విధింపఁబడినప్రకారము ఆది ని పూజించు భక్తునికిగాని లేక యోగికిగాని తనతోఁబుట్టువునుగాని క న్నెనుగాని ఇచ్చుటవలన పుణ్యముగలదు. పసిబాలురును అందముగల దును పూజార్హులు.

పశుపతిసిద్ధాంతము.

ఈ మతము రుద్రుని యవతారమని చెప్పఁబడు, నకులీశునివలన ప్రాపింపఁబడినది. ఆతఁడుకలియుగమున వైశంపాయన శకమునం దవతరిం టుల చెప్పెదురు. దీనిసిద్ధాంతంబు లెవ్వియనగా:— (౧) సమస్తకా ములకు కారణమైనట్టియు, అపరిమితశక్తులను కలిగినట్టియు, భగవం ఒకఁడుగలఁడు. ఆభగవంతుఁడొక్కఁడేయైనను గుణములనుబట్టియు,

...నశక్తియు, మహేశ్వరుడు, విష్ణువు మొదలుగాఁగల నామములచే పిల-
[illegible]బడియున్నాఁడు. (౨) జీవాత్మ భగవంతునితో సమము, శాశ్వత-
పదార్థమైనను ఆయనకుండు శక్తులు దానికి లేవు. (౩) భగవత్కృపవల
ఆ పరమపురుషుని సన్నిధానము ఆత్మకు దొరకును. మతకర్మములను జేయు
...ఫలనగాని లేక మతసిద్ధాంతముల ప్రకారము భగవంతుని దెలియుటవలన
...గాని భగవత్కృప గలుగును. (౪) మతకర్మము లెవ్వియనఁగా:—(అ) విభూ-
తిస్నానము. (ఆ) విభూతిమీఁద శయనించుట. (ఇ) రుద్రుని నామోచ్చా-
రణము. (ఈ) మహేశ్వరుని గుణములను, నామ[illegible]పు కీర్తనలు పా-
డుట. (ఉ) ఎద్దు అంకె వేయునటుల "హో"యని కేక వేయుట, (ఊ) గుర-
కొట్టుట, వణకుట, కుంటుట, ఉపసర్పించుట మొదలగు కృత్యములు.
(ఋ) నృత్యము (ౠ) పూజ (ఌ) ఉచ్ఛిష్టపదార్థములను భుజించుట,
...వలసినవి. (౫) మోక్షము బాధానివారణము చేమాత్రము లభింపదుగాని
సర్వజ్ఞత్వము, పడిగనాలోచించుట, ఇచ్ఛానుసారముగా ఆకారమును ధరిం-
చి, నిరాటంకముగా స్థలములందు సంచరించుట, వీనిని కలిగియుండవలెను.

పైనుదహరింపఁబడిన పనులుగాని జ్ఞానముగాని తమంతటతామే మో-
క్షము నియ్యఁజాలవుగాని భగవంతుని యిష్టముమీఁద వాని ఫలితము ఆ-
ధారమై యున్నది. వ్యవసాయము వర్షముమీఁద ఆధారమై యుండినను వ్య-
వసాయదారుఁడు చేయునటుల ఫలితము నమ్మకము లేకపోయినను మనుష్యు-
తమ పనులను చేయుచుండవలయును.

శైవ మతము.

ఈ మతము పశుపతిసిద్ధాంతమునుండి పుట్టినటుల కనఁబడుచున్నది.
క్రీస్తుశకము పదునొకండవ శతాబ్దములో జనించినది. శ్రీకాంత శివా-
చార్యు డీమతస్థాపకుడు. భగవంతుఁడు (పతి), ఆత్మ (పశు), పదార్థము
(పాశము) ఒకటికంటె మఱియొకటి వేఱువేఱని దాని నిశ్చయము. (౧) భగ-
వంతుఁడు (పతి) యజమానుడని, ఆత్మ పశువని, పదార్థము (పాశము) దాని
కట్టుత్రాడు అనియును, చెప్పబడుచున్నది. అనఁగా ఆత్మ యొక మృగము.
భగవంతుఁడు దాని యజమానుఁడు. పదార్థము దానిని కట్టుత్రాడు. (౨)
...డే దేవుఁడు. ఆయన సర్వదర్శి. ఆయనకు స్థూలశరీరము లేదు.
...లమైన శక్తియే ఆయన శరీరము. నిరాకారుని ధ్యానించుటకు
... పూజించుటకుగాని వీలు లేదు; గనుక తన దాసులకు దయచూప-
... కొన్ని యాకారముల నాయన ధరించును. సృజించుట, కాపాడుట,
...నాశము జేయుట, మఱుగు జేయుట, ఆయన పనులు. ఆయన సర్వానుగ్ర[illegible].
జంతువులచే జేయఁబడు పనుల విచారింపని వాఁడు కాఁడు. (౩) ఆత్మ [illegible]

ణుస్వరూపము గాదు. అది సర్వవ్యాపి. కాలముచేతగాని స్థలముచేత హద్దుగలదిగాదు. తమకర్మములనుబట్టి తిరిగీపుట్టుచుండును. పదార్థము డి పిడి, శివునిలో కలియుటవలనగాని, లేక ఆయనసన్నిధానస్సుకసవ మును,పొందుటవలనగాని మానవునిజన్మముసాఫల్యమగును. (౪) ఆత్మతో సంబంధము కొద్దికాలముండునదైనను పదార్థము శాశ్వతము. దానిగుణవ ర్ణియనఁగా —(క) మలముఅనఁగా ఆత్మలకుగల హేతుజ్ఞానమును,పసు యుశక్తిని. క[redacted]ర్థము. బియ్యమునకు ఊక, రాగికి తు ఎటువంటివో ఆత్మకు మల(పాప)మటువంటిది. (ఖ)రోధమను పదా యొక్క శక్తియని వర్ణింపుదురుగాని నిజముగానిది తనయోగ్యతకుఁదగి గాపదార్థమున కధ్యక్షుడుగానుండి ఆత్మనుమలుగుపఱచగల శివునిశ యున్నది. (గ) కర్మముఅనఁగాపని, లేక పనియొక్కఫలితము. (ఘ)మా ఇది సృష్టియందు ప్రకాశించును. ప్రపంచము నశించినతోడనే భగవచ్ఛ లోకలియును. (౫) (౧) జ్ఞానము. (౨) క్రియ. (౩) యోగము. (౪)చా

[illegible]

ను [illegible]

విద్యేశ్వరులగుదురు. కొందఱు శివునితోతుల్యులగుదురు. మఱికొంద మఱియొకవిధముగానగుదురు. పసులవిచారణలేకయే పరమాత్ముఁడు ఆ యొక్కమోక్షమునకు కారణమని పశుపతి మతసిద్ధాంతము. కర్మమునుబ పరమాత్ముఁడు కారణమని శైవులసిద్ధాంతము. ఈ విషయమునందే రెం తెగలవారికిని భేదము.

ప్ర త్య భి జ్ఞే వ మ త ము.

ఈ మతము అభినవగుప్తాచార్యునిచే స్థాపింపఁబడినది. ఇది శైవ ములో నొక భాగము. ప్రపంచము భగవంతుడైన శివుని యాకారమే నియు, పదార్థము, ఆత్మ,అనునవి శివునికంటె భిన్నమైన పదార్థములుకావ యు, ఈ మతసిద్ధాంతము. అయితే మాయ యను పదార్థముగలదు. దా లోఁబడియుండువరకు మానవుడు తనకర్మములనుబట్టి చచ్చిపుట్టుచుం వలయును. అయితే తానుమహేశ్వరుడేయని తెలిసినతోడనేవాడీకట్టును డి విముక్తుఁడై సర్వదర్శిత్వము,సర్వశక్తిత్వము, మొదలుగాఁగలగుణము పొందును. ఈగుణములనుబొందుటకుఆత్మయొక్క ముఖ్యస్వభావమునుమ దు తెలియుట యగత్యము. అయితే, మాయ జనించినవిధము స్పష్టముగా

రాశేశ్వర సిద్ధాంతము.

ఇదియు శైవమతములోనొకభాగమే. గోవిందభాగవత పదాచా-
,రాశేంద్రుడు, మొదలగు మాహేశ్వరులు తాము భగవంతునితోతు
ని యొప్పుకొనిన వారైనను, మోక్షము జ్ఞానమువలనను, జ్ఞానము చ
వలనను, గలుగును గనుకను, చదువుకొనుట ఆరోగ్యశరీరముండిననే
వీలులేదుగనుకను, మనశరీరములను బలముగాను శాశ్వతముగాను
ొనుట యగత్యమని చెప్పుదురు. హర గౌరుల సృష్టిసంగమమువలన
రపాదరసము,అభ్రికము, వీని సహాయమువలన [illegible]ములు
గోవిందభక్తునిచే నాజ్ఞాపింపఁబడిన విధముగా తయారుచేయఁబడిన
రసముయొక్క ప్రయోజనమువలన, దైవశరీరమును పొందినవారైన,
జీవులయందు అనేకులు దేవతలు, మునులు, మనుష్యులు, మోక్షమును
రి. ఈ పాదరసమును మొదట రక్తమునకును, తదనంతరము శరీర
మును ఉపయోగింపవలయును. ఇదిశరీరమును పరలోకసంబంధమైనదా
ఁజేయును. అట్టిశరీరములేక పరిశుద్ధజ్ఞానమును, ధ్యానమును, కలుగుటకు
రీదు. దృష్టిచేతగాని స్పర్శముచేతగాని లేకపూజచేతగాని పాదరసము
క్క ప్రయోజనమును పొందవచ్చును. పాదరసముయొక్క సహా
దైవశరీరమును పొందగానే పరిశుద్ధజ్ఞానము ప్రకాశించును. ఆ
వుడు మాయనుండి విముక్తుడై పరిపూర్ణత్వమును పొందును.

న్యాయసిద్ధాంతము.

ఈ సిద్ధాంతము త్రేతాయుగమున జనించినట్లుచెప్పఁబడు గౌత
స్థాపింపఁబడినది. దీనిసిద్ధాంతంబు లెవ్వియనఁగాః— (౧) ఆత్మ శరీ
రకంటెను ఇతరేంద్రియములకంటెను భిన్నమైనది. వివిధశరీరముల
యాత్మలు వేరువేరుగా నున్నవి. (౨) పరమాత్మయొక్కటే. అది
స్తవస్తువులను సృజించెను. అది సమస్తజ్ఞానమునకు మూలము. (3) ఆ
క శరీరములోనుండి మఱియొక శరీరమునకు పోవుచుండును. తాను
సత్కర్మమునకుగాని దుష్కర్మమునకుగాని తగినఫలము ననుభవించు
ను. (౪) బాధయొక్క నివారణయే యునికియొక్క యంతము. జ్ఞా
వల్లను, ఆత్మనుధ్యానించుటవల్లను, అనఁగా తన్ను దెలిసికొనుటవల్లను,
సుఖమును బొందునుగాని పుణ్యకార్యముల వలనగాదు. ఆ పుణ్యకా
లవల్ల గొప్పస్థితిదొరకును. (౫) ప్రత్యక్షము, అనుమానము, ఉపమాన
శబ్దము, అని ఈమతము నాలుగువిధ ప్రమాణములనొప్పుకొనుచున్నది.

కణాదసిద్ధాంతము.

కణాదసిద్ధాంతములు సాధారణముగా గౌతముని సిద్ధాంతమునే కోధవించుచున్నవి. ఈ ప్రపంచము శాశ్వతములగు పరమాణువులచే యంబడినదని ఆయన చెప్పుచున్నాడు. వేదములు క్రమమైనవిషయములు ఉపుచున్నందున ఒప్పుకొనుచున్నానుగాని దేవునినుండివచ్చినవని చెప్పుచున్నాడు. కణాదసిద్ధాంతమునకు వైశేషిక సిద్ధాంతమనికూడ పే...

పాణినిమతము.

పాణిని వ్యాకరణ శాస్త్రమునుచేసెను. వ్యాకరణ శాస్త్రము ...యుద్దేశ్యముమాటలకు క్రమమైన భాష్యము చేయుట వేదము ...పాదువిధమనియును, క్రమమైనపదము నుపయోగించుటవలన మే... లుగునయనియును, క్రమమైన యర్థము, పదము, తెలిసికొనుటవ... స్వర్గము లభించుననియును, ఈ మతసిద్ధాంతము. పరమాత్మ స్వ...ము వివిధపదములచేగ్రహింపబడు నొకవస్తువైయున్నది. గనుక ...ములు మాయాస్వభావస్థితులనుబట్టిపుట్టుచున్నవి. పదముల క్రమమైనయర్థ... తెలియుటయే అంత్యసుఖమునకు సాధనము.

———:(0):0:(0):———

బ్రాహ్మమతసిద్ధాంతము.

ఈ మతోద్ధారకుండు శ్రీ రాజా రామమోహనరాయడు. ఈతడు ౧౭౭౪ సం॥న, ...రాజధానితోచేరినహూగ్లీజిల్లాలోని రాధానగ...రమున, కులీనబ్రాహ్మణవంశమునందు, జన్మించెను. ఈతడు హిందువులలో...శేషాభిప్రాయములను తొలగించి ఒకజాతివారినిగాచేయవలెనని (పరిశు...మైనఅద్వైమతమును) ఏకేశ్వరోపాసనను ప్రబలపఱచుటకు కలకత్తాలో, జో...డాసాంకోలో, ౧౮౩౦ సం॥న, (బ్రహ్మోపాసనామందిరము) బ్రాహ్మసమాజము...రమును స్థాపించి, ఇండియాదు... ఇంగ్లీషుపార్లమెంటుకు మొఱపె...ట్టిసవరించుటకు, ఇంగ్లాండునకు వెళ్లి ...౩ సం॥ సెప్టంబరు ౨౭ తా॥న, ...బ్రిష్టలునగరమున, స్వర్గస్థుడయ్యెను. బ్రాహ్మమతము ననుగమమ్మున కన్...ర్చినవారు శ్రీ మహర్షి దేవేంద్రనా... సిద్ధాంతము...తెల్పియనగా:—

౧. ఈప్రపంచమునకు సృష్టిస్థితిలయకారణభూతుఁడైన దేవుఁడొ ...డే. ఆయన ఆత్మస్వరూపి. శక్తియందును, జ్ఞానమందును, ప్రేమయం ...న్యాయమందును, నీతియందును, పవిత్రతయందును, అనంతుఁడు. సర్వ ...పి. నిత్యుఁడు. ఆనందస్వరూపి.

౨. జీవాత్మ నిత్యమైనది. క్రమక్రమముగానంతములేని వృద్ధినిపొం ...దును. అది చేయుపనులయందు నీశ్వరునకుత్తరవాది...

౩. భగవంతుని ఆత్మస్వరూపినిగాను, సత్యజ్ఞానానందస్వరూ...ని ...పూజింపవలయును. నిజమైన ఆనందమును, మోక్షమును, పొందు... భగవత్పూజ అగత్యము.

౪. భగవంతునియందలి ప్రేమయు, జీవితకాలమునందంత... ...యిష్టమునుచేసి నెరవేర్చుచుండుటయు, నిజమైనపూజ.

౫. ప్రార్థనయు, భగవంతునినే ఆధారముగా నమ్ముటయు... ...ఖ్యము ననుభవించుటయు, ఆత్మీయమైన బలమును పొందు... ...టలు.

౬. సృజింపఁబడిన యేవస్తువును భగవంతునికి బదులుగాఁ... ...దు. ఏమనుష్యునిగాని లేక యేపుస్తకమునుగాని పొరబాటు... ...డపనిగాని, మోక్షమునకు ముఖ్యాధారమనిగాని, తలంచ...

౭. భగవంతునితండ్రి భావముతోను, మానవకోటిని సహోదర ...ముతోను, చూడవలయును.

౮. భగవంతుఁడు పుణ్యులను సన్మానించును. పాపులను శిక్షించును. ...శిక్ష పాప నివారణను కలిగించునుగాని శాశ్వతముగా నుండదు.

౯. చేసినపాపమునకుగాను నిర్మలహృదయముతో పశ్చాత్తాపము ...ఁకను దానిని చేయకుండుటవలన పాపనివారణమగును. జ్ఞాన ...దును, యోగ్యతయందును, పవిత్రతయందును, భగవంతునితో లీయమ ...యే నిజమైన మోక్షము.

పల్లె - చెంచలరావు.

విషయసూచిక.